తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
ఆగస్ట్
16 ఆగస్ట్ 2025

# జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అవార్డుల పంట

**ఉత్తమ కమిషనర్‌గా ఎన్. వసంత**
**శానిటేషన్ విభాగం సిబ్బందికి ప్రత్యేక గౌరవం**



**జవహర్‌నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి ):** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు అవార్డుల వర్షం . శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంతకు ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం శానిటేషన్ విభాగం కామాటిక విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కు, స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న రేణుకకు ఉత్తమ ఉద్యోగి అవార్డులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ అవార్డులు మాకు మరింత బాధ్యతను పెంచాయని ప్రజాసేవలో ఎప్పుడు మమేకమై ఉంటామని తెలిపారు సేవ చేయాలనే సంకల్పంతోనే విధులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఉద్యోగులుగా అవి మా



బాధ్యత అని తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఈ విధమైన అరుదైన గౌరవం దక్కడం ఆనందదాయకమైన తెలిపారు. కార్పొరేషన్ లోని ప్రజలకు మరింత సేవలు చేసే అదృష్టం దక్కిందని ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని తెలిపారు.

# సాగర్ రింగ్ రోడ్డులో హెచ్‌ఎమ్‌జెడ్ కార్స్‌లో దేశభక్తి జెండా పండుగ



చంపాపేట్ ఆగస్టు 15 (జనం సాక్షి) :

సాగర్ రింగ్ రోడ్డులోని హెచ్‌ఎమ్‌జెడ్ కార్స్ రెండో షోరూమ్ ప్రాంగణం ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తి రంగులతో కళకళలాడింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఘనంగా జాతీయ పతాకావిష్కరణ జరిపారు. కార్యక్రమానికి హెచ్‌ఎమ్‌జెడ్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్‌ఎమ్‌జెడ్ కార్స్, హెచ్‌ఎమ్‌జెడ్ కన్స్ట్రక్షన్స్) యజమాని మొహమ్మద్ హసన్ అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకను మొహమ్మద్ ముజాహిద్ అలీ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఆయనతో పాటు మొహమ్మద్ జాహిద్ అలీ, మొహమ్మద్ ఆబిద్ అలీ, మొహమ్మద్ హమీద్ అలీ, వహీద్ ఖురేషీ మరియు హెచ్‌ఎమ్‌జెడ్ కార్స్ సిబ్బంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, పెద్దలు కలిసి జాతీయ గీతాలు ఆలపించి వేడుకకు మరింత శోభ చేకూర్చారు. జెండా ఆవిష్కరణ అనంతరం అతిథులు దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి ప్రాధాన్యంపై ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా "దేశానికి సేవ చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యం" అని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# అలంకారప్రాయంగా మారిన నిఘా నేత్రం

## మండల కేంద్రంలో ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఏంటి ?

**మర్పల్లి ఆగస్టు 15 (జనంసాక్షి)** నేటి సమాజంలో జరుగుతున్న నేరాలు అదుపునకు సీసీ కెమెరాలు కీలకంగా మారుతాయి. ఏదైనా నేరాలు జరిగిన వెంటనే సీసీ కెమెరాల ఫుటేజ్ సహాయంతో కేసులు చేదించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. సీసీ ఫుటేజ్ సహాయంతో కేసులు చేదించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాంటి సీసీ కెమెరాలు మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్నాయి. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రధాన కూడలిలో పెట్టి పంచాయతీ కార్యాలయంకు అనుసంధానం చేశారు.



దొంగతనాలు కానీ ఇతర సంఘటనలు ఏవైనా జరిగిన వెంటనే పోలీసుల దర్యాప్తులో సీసీ కెమెరా ఫుటేజ్ ను కీలకం గా మారుతాయి. మండల కేంద్రంలో ఉన్న సీసీ కెమెరాలు ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం. వర్షానికి, ఎండకు సీసీ కెమెరాలు పూర్తిగా పాడైపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని బాగు చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి సంఘటన మండల కేంద్రంలోనే ఉంటే మారుమూల గ్రామాలలో ఇంకెలా ఉండాలని పలువురు మాట్లాడుకుంటున్నారు.

# అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

**కొనఊపిరి ఉన్నంత వరకు తాండూరుకు సేవ చేయడమే ధ్యేయం**
**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



**తాండూరు అగస్టు 15 (జనంసాక్షి)** అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఓ వీడియా విడుదల చేస్తూ మాట్లాడారు. తాను బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న ప్రచారాలను ఖండించారు. కొంతమంది కాలం గడుపుకునేందుకు తొత్తులుగా మారి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో బీజేపీ రూ. 100 కోట్లు, వేల కోట్ల కాంట్రాక్టులు ఇస్తామన్నా ఆశపడలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, తాండూరు ప్రజలకు అన్యాయం చేయొద్దని బీజేపీ కుట్రలను బహిర్గతం చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని, తాండూరును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తన లక్ష్యమన్నారు. కొనఊపిరి ఉన్నంత వరకు తాండూరుకు సేవ చేయడమే ధ్యేయమని అన్నారు. ఎన్నటికి పార్టీని వీడే పనిచేయనని అన్నారు. తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను తాండూరు ప్రజలు, పార్టీ నేతలు నమ్మరని అన్నారు. బీజేపీలోకి గువ్వల బాలరాజును పంపి.. తరువాత బీజేపీలో చేరుతానని కొందరు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం "లేదని, బీజేపీలో చేరడం హాస్యాస్పదమేనని ఖండించారు. ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ఇలాంటి ప్రచారాలను మానుకుని , కాంగ్రెస్ చేస్తున్న మోసాలను, హామిలను నిలదీసే కార్యక్రమాలు చేపట్టాలని హితవు పలికారు. త్వరలోనే తాండూరుకు వస్తానని, స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం నేతలతో కలిసి పనిచేస్తామని అన్నారు.

# వికలాంగుల కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించి, జండా వందనం సమర్పించిన దివ్యాంగులు

**ఘట్కేసర్ (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి హాజరై జండా ఆవిష్కరణ చేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర అమరవీరులకు నివాళులర్పించి, 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల లింగమల్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ తదితర భారత స్వాతంత్ర అమరవీరులను స్మరించుకుని ప్రతి పౌరుడు జెండా వందనం సమర్పించి దేశభక్తిని చాటాలని తెలియజేశారు. ఈ సందర్భంగా





సలహాదారు మొక్క ఉపేందర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి తోడ్పడేలా కృషి చేయాలని సంఘాల నాయకులకు తెలియజేసారు. మహిళా సంఘాల నాయకులకు శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు మాజీ అధ్యక్షులు శీను గౌడ్, యు ఎల్ బి వికలాంగుల సంఘ గౌరవ సలహాదారు మొక్క ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మైస మైసయ్య, మీసాల లక్ష్మి దాసరి బుల్లయ్య విజయ, మొక్క దివ్య, మండవ గోపి, ఇప్పల బాల నరసయ్య, గడ్డం అంజయ్య, ఎం.రాంబాబు, భూతం అరుణ, కోల్పుల సంతోష, మరి రమణమ్మ మాదారపు పూలమ్మ, మహేష్, మాదారపు వెంకటేష్, దాసరి బాబు, కాకర్ల ఐలమ్మ, వనిత తదితర నాయకులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో జండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు స్వాతంత్ర్య స్ఫూర్తితో మెలగాలి

- శివరాంనగర్ తాజా మాజీ కౌన్సిలర్ ఎం.నవీన్ కుమార్



**వికారాబాద్ ఆగస్టు 15, (జనంసాక్షి):** వికారాబాద్ పట్టణ పరిధిలోని 32 వార్డు శివరాంనగర్ కాలనీలో స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ యం.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ భారత పౌరుడు స్వాతంత్ర స్ఫూర్తి తో మెలగాలన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు జమాలుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, మల్లప్ప, అశ్వక్, షరీఫ్, నర్సింలు, మొగులయ్య, రాజు, ఆబిద్, ఇస్మాయిల్, గౌస్, ప్రభాకర్, లక్ష్మయ్య, రాజా స్వామి, బాలకృష్ణ, మల్లయ్య, ఫక్రుద్దీన్, సుధాకర్ రెడ్డి, అనిల్, నవీన్, వినయ్, రాము, రైముద్దిన్, షరీఫ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్హో హ దేశ్‌కి బచావో




**ఉప్పల్ ఆగస్టు 15 (జనంసాక్షి):** ఈరోజు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్‌లోని శ్రీనివాస హైట్స్ లో జరిగిన ఇండిపెండెన్స్ డే కార్యక్రమంలో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ వారు క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం క్యాన్సర్ హటావో దేశ్ కి బచావో అనే నినాదం తో కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి మరియు చిలుకనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్కాలని వాసులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవం



**ఉప్పల్ ఆగస్టు 15 (జనంసాక్షి):** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో జాతీయ జెండా ఎగురవేసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .



**నిజాంపేట్ ఆగస్టు 15(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్‌లోని ఏనుగుల బొమ్మ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థలకు చెందిన నాయకులు కాలనీవాసులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకురాలు కొల్లి మాధవి, డాక్టర్ ఎంఆర్ఎఫ్ రాజులు హాజరై జాతీయ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ప్రసాద్ రాజు లక్ష్మీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం

- బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ ఆగస్టు 15, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో 79వ.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, జెండా ఆవిష్కరించిన అనంతరం అయన మాట్లాడుతూ అనేక మంది వీరుల త్యాగాల బలిదానాల ఫలమే మనం ప్రస్తుతం అనుభవిస్తున్న స్వాతంత్రమని. నేటి యువత ఈ స్వాతంత్ర ఫలాలను అందిపుచ్చుకొని యువత దేశ అభివృద్ధిలో సమగ్రత లో పాలు పంచుకోవాలన్నారు, స్వాతంత్ర్యం బానిస సంకెళ్ళు తెంచి స్వేచ్ఛావాయువుల కోసం వందల ఏండ్లు పోరాడినయోధులను స్మరించుట మన కర్తవ్యం అని వారు కొనియాడారు, ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవి, జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్, జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, జిల్లా మీడియా కన్వీనర్ మోహన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘు వేందర్, జిల్లా కోశాధికారి హనుమంత్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎం ప్రవీణ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**ఉప్పల్ ఆగస్టు 15 (జనంసాక్షి):** స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియా వద్ద అదే విధంగా రామంతాపూర్ మెయిన్ రోడ్డులో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,సత్యనగర్,,శ్రీరామణపురం,చర్చి కాలనీ,దేవేందర్ నగర్ కాలనీ జాతీయ జెండావిష్కరణ చేసిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో స్వతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాలనీల్లో బస్తి లలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**బషీరాబాద్,ఆగస్టు15 (జనంసాక్షి):** మండల పరిధిలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం,వివిధ ప్రభుత్వ కార్యాల యాలపై, పాఠశాలలపై,జాతీయ జెండాను ఎగురవేసి 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం బాలలకు పండుగల ఉండేది,79వ స్వాతంత్ర దినోత్సవానికి బాల లు లేకపోవడం,వర్షాల కారణంగా పాఠశాలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు లేక బోసుపోయాయి అన్ని విద్యావంతులు,గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాహేదా బేగం,ఎంపీడీవో తిరుమల స్వామి, ఎస్.ఐ నుమాన్ అలీ,పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**కొడంగల్ రూరల్ (జనంసాక్షి):** నందారం గ్రామంలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బెస్ట్ ఆశ కార్యకర్త అవార్డు జిల్లా కేంద్రం వికారాబాద్ లో కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవడం అయినది ఆశ కార్యకర్త బండ గుండా శశికళ ఆమె కృషికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తపరిచినారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న రెవెన్యూ సిబ్బంది



**బషీరాబాద్, ఆగస్టు 15 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల రెవెన్యూ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్,కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాలను అధికారులు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి,పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.వారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాలను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.మా సేవలు ఎల్లప్పుడూ ప్రజలకే అంకితం అని అన్నారు. సమయపాలన పాటిస్తూ,సమస్య ఉందని ఎవరు వెళ్లిన,వెంటనే వారి సమస్యలను ఓర్పుతో పరిష్కరించే వారికి ఇలాంటి ఉత్తమ అవార్డులు మరెన్నో రావాలని,ఉత్తమ శిఖరాలకు ఎదగాలని మండల ప్రజలు కోరుకున్నారు.

## ఘనంగా తలారి మల్లేష్ జన్మదిన వేడుకలు



**యాచారం, ఆగస్టు 15 (జనంసాక్షి):** గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం యాచారం మండలం అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వారిని ఆయన నివాసంలో కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు కాకి నరసింహ , బేగర్ కంచ మాజీ ఉప సర్పంచ్ జరుపుల రూప్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**కేశంపేట, ఆగస్టు 15 (జనంసాక్షి) :** మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆవరణలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ ఆజాంఅలీ , పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నరహరి, ఎంపీ డీవో కార్యాల యం ఆవరణలో ఇన్చార్జి ఎంపీడీవో కిష్టయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 (జనంసాక్షి) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వాడవాడల మువ్వెనల పతాకం రెపరెపలాడింది. కుల మత రాజకీయాలకు అతీతంగా జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలను జరుపుకున్నారు.

**కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో....**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సూరారంలోనీ కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టియు డబ్ల్యూ జేఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సాయిబాబా,జిల్లా కార్యవర్గ సభ్యులు దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రాజేందర్, కల్కి మూర్తి, కోశాధికారి శేషారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు గ్రంధాలు, మల్లేష్, సైదులు, నాగబాబు, సుగ్రీవుడు, సంతోష్, శోభన్, శ్రీనివాస్, రవీందర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

**వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్...**



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ డివిజన్ పరిధిలోని పలు బస్తీర్ణం పర్యటించి జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల స్ఫూర్తిగా దేశ భవిష్యత్తు కోసం యువత పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నిజాంపేట్ ఆగస్టు 15(జనంసాక్షి):** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా లీడర్ కోలన్ నర్సింహా రెడ్డి హాజరై మువ్వన్నెల జెండా ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, దస్తగి రి, బాలకృష్ణ,భాగ్యమ్మ, నర్సమ్మ, జీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేట్ ఆగస్టు 15(జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి నిజాంపేట్ డబల్ బెడ్ రూమ్ వద్ద నిర్వహించిన జెండా ఆవిష్కరణకు హాజరై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 15 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ లోని ఇప్పుడు మీ పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజు , స్కూల్ ఇన్చార్జి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా





జరిగాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి, ఆగస్టు 15 (జనంసాక్షి):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని దొడ్లబస్తీలో ఎస్.సి. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలోకరణం గోపి, కనుకుంట్ల ప్రవీణ్ , మొత్కుపల్లి యాదగిరి, వజ్జల,రాజ్ కుమార్, మొత్కుపల్లి రాజేందర్,మునగాల శేఖర్,ఎమ్ వెంకటేష్ శ్రీకాంత్, వినయ్, నరసింహ. లక్ష్మి,నాగమణి,మనోహర,బలమని, జ్యోతి,ఐశ్వర్య, పాల్గొన్నారు.

**హయత్ నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు జాతీయ జెండాను ఎగురవేసి, కళాశాల ప్రగతిని, భవిష్యత్తు కళాశాలలో అకాడమిక్, ఉద్యోగ కల్పన, పరిశోధన, అభివృద్ధిపై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఇందిర, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.నరసింహ, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన నర్ల సురేష్



**అల్వాల్, ఆగస్ట్15 (జనంసాక్షి) :** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత నర్ల సురేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు సమాజ శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్నామని సురేష్ తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను ప్రతి పౌరుడు ప్రతిరోజూ స్మరించుకోవాలని, సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్‌రెడ్డి, జితేందర్, శంకర్‌రెడ్డి, దప్పు రాజు, జావిద్, మహేష్, పవన్, ప్రశాంత్‌రెడ్డి, సతీష్, విజయ్, అంజిరెడ్డి, ధనరాజ్, వెంకటేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, సురేష్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మొయినాబాద్ ఆగస్టు 15 (జనంసాక్షి) :** మండల మున్సిపల్ పరిధిలోని ఆయా కార్యాల యాల్లో పాఠశాలల్లో యువజన సంఘాల ముందు అందరూ కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. శుక్రవారం పంద్రాగస్టు జండా పండుగ పురస్కరించుకుని తాసిల్దార్ కార్యాల యం ముందు తాసిల్దార్ గౌతం కుమార్ మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో సంధ్య మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ కాజా మొయజది పాఠశాలల్లో ఉపాధ్యాయులు గ్రామపంచాయతీలో గ్రామాధికారులు జండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. దీంతో గ్రామాలలో పాటు కార్యాలయం త్రివర్ణ పథకం రెపరెపలాడింది.

## హయత్ నగర్ డివిజన్‌లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**హయత్ నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ లోని వార్డ్ కార్యాలయం, వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఉత్తమ ఎంపీఓగా శ్రీలత

- ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా శ్రీనివాస్



**యాచారం, ఆగస్ట్ 15 (జనంసాక్షి):** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాధారులు వేం నరేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ,కార్పొరేషన్ చైర్మన్ లు, మల్ రెడ్డి రాం రెడ్డి , చల్లా నర్సింహా రెడ్డి చేతుల మీదుగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు యాచారం మండల ఎంపీఓ శ్రీలత , నందివనపర్తి సెక్రెటరీ శ్రీనివాస్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తమ బాధ్యత మరింత పెరిగిందని మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడంతో తన బాధ్యత మరింతగా పెరిగిందని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నంది వనపర్తిని తమ గ్రామ పంచాయతీగా చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకోవాలి



**మొయినాబాద్ ఆగస్టు 15 (జనంసాక్షి) :** లోని శివా నగర్ కాలనీలో కోపరేటివ్ చైర్మన్ మరియు కాలనీ అధ్యక్షులైన మందడి చంద్రా రెడ్డి గారు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగినది.ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను వాళ్ళ త్యాగాలను మరొక్కసారి స్మరించుకోవడం జరిగినది.అందరూ ఐక్యమత్యంతో, కలిసికట్టుగా కష్టపడి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి, మన దేశాన్ని ప్రపంచంలోనే అంగ్రగామిగా నిలపాలని యువతకు సందేశం ఇవ్వడం జరిగినది.ఈ కార్యకరమానికి భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన సామ మాధవ రెడ్డి గారు, ఎల్లకొండ వెంకట్ రాంరెడ్డి గారు, బొక్క శ్రీనివాస్ రెడ్డి గారు, సూరెడ్డి సురేందర్ రెడ్డి గారు, బొక్క నరేందర్ రెడ్డి గారు, దారెడ్డి రవీందర్ రెడ్డి గారు, మందడి కృష్ణ రెడ్డి గారు, సత్తు కాశారావు గారు, సురేష్, మందడి రాఘవ రెడ్డి మరియు బండారు చంద్రా రెడ్డి గారు పాల్గొని జెండా కార్యకరమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## ఘనంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఓయూ ఆగస్టు 15 (జనంసాక్షి):**ఉస్మానియా యూనివర్సిటీలో 79వ స్వతం త్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల భవనంపై మువ్వన్నెల జెండాను ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ఆవిష్కరించారు. ఎన్సీసీ , ఎన్ఎస్ఎస్, ఓయూ సెక్యూరిటీ గార్డ్స్ వందనాన్ని ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రగతిలో విశ్వవిద్యాలయాలు క్రియాశీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మర్పల్లి ఆగస్ట్ 15 (జనంసాక్షి):** మర్పల్లి మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని స్కూళ్లలో, వసతి గృహాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద ఏర్పాటు చేశారు. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో జయరాం, పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ రవూఫ్, సహకార సంఘం ముందు చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ముందు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఐకేపి కార్యాల యం ముందు ఏపిఎం సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షుడు సురేష్, బిజెపి కార్యాల యం ముందు పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ముందు ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలుపార్టీల నాయకులు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఈసీగా ప్రశంస పత్రం



**కొడంగల్,ఆగస్టు15(జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా దౌల్తాబాద్ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇంచార్జ్ ఈసీ గా పనిచేస్తున్న వి.క్రిష్ణ హరి ప్రశంస పత్రం అందుకున్నారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్మికులు ఆర్థికంగా కుటుంబ పోషణతో అభివృద్ధి చెందాలి



**మొయినాబాద్ ఆగస్టు15(జనంసాక్షి):** మాజీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి.. భవాని నిర్మాణ కార్మికులు ఐక్యమత్యంగా కలిసి ఉండి ఆర్థికంగా కుటుంబ పోషణతో అభివృద్ధి చెందాలని పిఎసిఎస్ మాజీచైర్మన్ జగన్మోహన్ రెడ్డి భావన నిర్మాణ కార్మిక సంఘం సెంట్రింగ్ యూనియన్ మండలాధ్యక్షుడు బుర్ర శంకర్ పేర్కొన్నారు శుక్రవారం జండా పండుగ పురస్కరించడానికి భవన నిర్మాణ కార్మిక సంఘం సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి సమావేశం నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి పాల్గొ ని సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం మరో శంకర్ మాట్లాడుతూ ఐక్యమద్యంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు సెంట్రింగ్ లో పనిచేస్తున్న వారందరూ కలిసికట్టుగా ఉందామని పేర్కొన్నారు కలిసి అందరూ యూనిట్‌గా ఉన్నప్పుడే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శంకర్ ప్రధాన కార్యదర్శి రవి సాగర్ కోశాధికారి మనకర్నాగర్ గ్రామస్తులు మేస్త్రీలు కార్మికుల పాల్గొన్నారు..

## సూర్య నగర్ కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**హయత్ నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధి లోని సూర్యనగర్ కాలనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీనియర్ భారస పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వ రి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**రాజేంద్రనగర్,ఆగస్టు 15 (జనంసాక్షి):** రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ఉపకమిషనర్ సురేందర్ రెడ్డి, కాటేదాన్ భాజపాకార్యాలయం వద్ద చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్‌తో శ్రీనివాస్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. శివరాంపల్లి ప్రాథమిక పాఠశాలలో, ఉప్ప ర్ పల్లి ఎర్రబోడ ప్రభుత్వ పాఠశాలలో డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ ప్రేమావతి పేట వద్ద అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ స్థానిక భాజపానాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజేం ద్రనగర్ చౌరస్తాలో అర్బన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ 2వ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో చత్రప తి శివాజీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవి ష్కరించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొ రేషన్‌లో కమిషనర్ శరత్చంద్ర, నార్సింగ్ మున్సి పాలిటీలో కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, మణికొండ మున్సిపాలిటీలో కమిషనర్ ప్రదీప్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు. మణికొండ మున్సిపాలిటీలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్లు జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్నారు. నార్సింగ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, స్థానిక మాజీ కౌన్సిలర్లు ఆధ్వర్యంలో జాతీయ పతాకవిష్కరణలో పాలొ ్గన్నారు. హైదర్ షా కోట్‌లో మాజీ డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సంతోష్ రాజిరెడ్డిలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. మణికొండ మున్సిపాలిటీ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణలో మాజీ చైర్మన్ నరేందర్ ముదిరాజ్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోకాపేటలో మాజీ కౌన్సిలర్ శివారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు. అలాగే కోకాపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు గోపాల విజయబాబు జి.శివా రెడ్డి, దుర్గేష్ యాదవ్‌లు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అరవ పల్లి వంశీ ఆధ్వర్యంలో అల్కాపూర్ లోని జయశంకర్ పార్కులో ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చంపాపేట్ ఆగస్టు 15 (జనంసాక్షి):** మారుతీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని లైబ్రరీ భవనం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కందుకూరు సుధాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట కృష్ణదొర, కోశాధికారి సామా శ్రీధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుఖజీవన్ రెడ్డి, సద్ది మల్లా రెడ్డి, నాగపురి నర్సింహచా ర్యులు, అలాగే జనార్దన్ రెడ్డి, మణికొండ రమేష్ కుమార్, సామ కృష్ణారెడ్డి, నరసి ంహారెడ్డి తదితర కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు స్వా తంత్ర్యం సాధించిన చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మరియు నేటి తరం దేశ నిర్మాణంలో పోషించవలసిన బాధ్యతలను వివరించారు. దేశా భివృద్ధిలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కాలనీ వాసులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాతీయ పతాకానికి వందనం చేశారు. దేశభక్తి గీతాలు, నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా విజయలక్ష్మి



**వికారాబాద్ ఆగస్టు 15, (జనంసాక్షి):** స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ సుధీర్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాకిర్ అహ్మద్ సమక్షంలో వికారాబాద్ మున్సిపల్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన అల్లపూరం విజయలక్ష్మి ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ ప్రశంసపత్రం అందుకున్నారు, మరింత ఉత్సాహంతో విధులు నిర్వహిస్తానని, తమను గుర్తించి ప్రశంస పత్రం అందజేసిన అధికారులకు, తోటి సహచర ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## స్వాతంత్రం వచ్చిన 79 ఏళ్లైనా పేదలకు న్యాయం జరగలేదు : సిపిఐ



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 15 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని రావి నారాయణరెడ్డి కాలనీ -1, 2, 3 (భూపోరాట కేంద్రం), గడ్డి అన్నారం ఫుట్ మార్కెట్, జెఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన 79 ఏళ్లైనా దేశంలో ఇంకా మూడు పూటల భోజనం కూడా దొరకని పరిస్థితులు, గుడిసెల్లో నివసిస్తున్న పేదలు, ఉచిత వైద్య-విద్యా సదుపాయాల లేమి కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లను పక్కా నిర్మాణాలతో అందించాలని డిమాండ్ చేశారు. హత్య రాజకీయాలు ఆగాలని, మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఎర్రకోటపై ఎర్రజెండా ఎగిరినప్పుడే పేదలకు పూర్తి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, పార్టీ నాయకులు కేతరాజు నరసింహ, వేణుగోపాల చారి, వట్టి నవనీత, దాసరి ప్రసాద్, ఏషాల నరసింహ, చిర్ర శేఖర్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకుంటున్న ఏడి. డాక్టర్ నోవా



**కొడంగల్ ,ఆగస్టు 15 (జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కార్యాలయంలో పశు వైద్య ఉద్యోగ సేవలకు గాను తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ,వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ సత్యనారాయణ రెడ్డి,జిల్లా పశు వైద్య అధికారి సదానందం చేతుల మీదుగా కొడంగల్ ఏడి డాక్టర్ నోవా ఉత్తమ ఉద్యోగి సేవ పురస్కారం అందుకున్నారు.

# శేరిలింగంపల్లిలో వైభవంగా మువ్వన్నెల జెండా రెపరెపలు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కోలాహలం కొట్టొచ్చినట్టు కనిపించింది. రోడ్లపై ఎక్కడ చూసినా త్రివర్ణ పతాకాలు, జెండా ఆవిష్కరణలు, బైకు ర్యాలీలు, యువకుల హంగామాతో జాతీయ పండుగను స్వాతంత్ర్యకాంక్ష పరిఢవిల్లింది. ప్రభుత్వ, ప్రైవేటు, అధికారిక, అనధికారిక, సామాన్యుడి నుండి ఉన్నత స్థాయి వరకు ఎక్కడ చూసినా 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్తో కొనసాగించిన యుద్ధంలో భారత పోరాటపటిమ, విజయం సాధించిన విధానం స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ప్రస్ఫుటంగా కనిపించడం విశేషం.

**"ఎమ్మెల్యే అరికపూడి నేతృత్వంలో...."**

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నేతృత్వంలో నియోజకవర్గం పరిధిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలుఅంగరంగ వైభవంగా జరిగాయి. మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ డివిజన్ల పరిధిలో, కాలనీలు, అసోసియేషన్ల పరిధిలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఆయా నాయకులు అందజేసిన మిఠాయిలను ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు.

**"ఆయా డివిజన్ల పరిధిలో..."**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్ల పరిధిలో సంబంధిత కార్పొరేటర్లు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాలను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలో ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ పరిధిలో



మంజుల రఘునాథ్ రెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో రాగంనాగేందర్ యాదవ్, ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలో పూజతా జగదీశ్వర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ పరిధిలో వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గంగాధర్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ పరిధిలో హమీద్ పటేల్ తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలు బస్తీలలో పాల్గొని స్వాతంత్ర దినోత్సవ ప్రత్యేకతలను వివరించారు.

**"శేరిలింగంపల్లి జోన్ పరిధిలో... "**

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో పంద్రాగస్టు వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం పరిధిలో సర్కిల్ ఉప కమిషనర్, చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డిసి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అలనాటి స్వాతంత్ర దినోత్సవ వైభవాలను గుర్తు చేస్తూ... నాటి త్యాగమూర్తుల కృషిని కొనియాడారు. ఆయా కార్యాలయాలలో పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు మరియు సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బోడుప్పల్ ఆగస్టు15(జనంసాక్షి):** పాత్రికేయుల పాత్ర కీలకమని మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ భక్తిగీతాల నడుమ వందనం చేశారు.ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారు కల్యాకరి ఎల్లయ్య మాట్లాడుతూ, "సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర అమూల్యం. పత్రికా విలువలను కాపాడుతూ జర్నలిస్టులు పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కార్యదర్శి వడెమాను సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు, నిరుడు అంజన్ కుమార్, సభ్యులు ఎన్. రాము యాదవ్, వంగ శ్రీనివాస్ రెడ్డి, బుష గణేష్, శేరి కరుణాకర్ రెడ్డి, జంగా నరేందర్ యాదవ్, బైరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** తుంకుంట మున్సిపాలిటీలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కమీషనర్ ఎంఎన్ ఆర్ జ్యోతి, మండల కార్యాలయం లో ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ ంలో మమతా భాయి , పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ లతోపాటు పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయలలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది.

**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):**ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐఎన్టియూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో సాగర్ రోడ్, మంచాల రోడ్డులోని ఆటో స్టాండ్‌ల వద్ద కార్మిక యూనియన్ సభ్యులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు పల్నాటి భాస్కర్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు కల్పన, మున్సిపాలిటీ అధ్యక్షురాలు వర్త్య జ్యోతి, నాయకులు పర్వతాలు, కుమార్, ప్రభాకర్, విష్ణు, సాయి, సురేష్, మహేష్, కూర రాజు, పాల్గొన్నారు.

**మల్కాజిగిరి, (జనంసాక్షి):** మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ కార్యదర్శి విశాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారత స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు బలిదానం చేసిన యోధులను స్మరించారు. కార్యక్రమంలో తేజా, మనోహర్, సంగమేష్, రమణారెడ్డి,కృష్ణమూర్తు , పవన్ మహేందర్ , శివ , జ్యోతి కుమార్,దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



**షాబాద్, (జనంసాక్షి):** ఎంతోమంది పోరాట వీరుల త్యాగాలతో సాధించుకున్న స్వతంత్రాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా జరుపుకోవాలని షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతా రెడ్డి, షాబాద్ తహసిల్దార్ అన్వర్ అన్నారు. శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవం లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు, అలాగే తహసిల్దార్ కార్యాలయంలో అన్వర్ జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు. బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, బిఆర్ఎస్ నాయకులు జడల రాజేందర్ పట్నం రాజేందర్ రెడ్డి మినీ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడు తూ... శాంతి భద్రతల పట్ల నిరంతరం సైనికుల్లా పోరాడుతూనే ఉంటామని అన్నారు. నిరంతరం నిఘా నేత్రాలతో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని మరొకసారి ప్రజలకు తెలియజేస్తూ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**రాజేంద్రనగర్,(జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నార్సింగ్ గ్రామంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ ఆధ్వర్యంలో నార్సింగి మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

**హయత్ నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్సర్ నాగరాజు గౌడ్

## దేవర యంజాల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** 79వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్ ప్రైమరీ స్కూల్ దగ్గర అఖిల పక్ష పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మాజీ సైనికులు,మాజీ ప్రజా ప్రతి నిధులు,వివిధ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,పుర ప్రముఖులు, పలు యూత్‌ల సభ్యులు,తదితరులు హాజరై మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం మాజీ సైనికులు నానిగళ్ళ లక్ష్మణ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.వారితో పాటు మాజీ సైనికులు గడ్డమీది స్వామి హాజరైనారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, అల్వాల్ సొసైటీ డైరెక్టర్ యన్ యాదగిరి ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి మహిపాల్ రెడ్డి ,మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి జైపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ఇ శ్రీనివాస్ ముదిరాజ్ ,మాజీ ఉప సర్పంచ్ తిరు పతి శంకర్ గౌడ్ ,మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహా రెడ్డి ,రామాలయం మాజీ చైర్మన్ పి వీరారెడ్డి ,మాజీ కౌన్సిలర్ పి నర్సింగ్ రావు గౌడ్ ,రామాలయం ధర్మకర్తలు ఏ భారతి ,యన్ హరి గోపాల్ ,జి హరికృష్ణ ,డాక్టర్ రామ రావు ,మాజీ వార్డు సభ్యులు డి ప్రకాష్ గౌడ్ ,జి శ్రీనివాస్ ,అనంత్ రెడ్డి ,రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి ,పలు యూత్ ల సభ్యులు,పుర ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక సూపర్ స్పెషలిస్ట్ ఆసుపత్రిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తాండూరు అగస్టు 15(జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వినాయక సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో నిర్వహించారు, వినాయక సూపర్ స్పెషలిస్ట్ ఆసుపత్రి అధినేత మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బియ్యం మనోహర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి ఆసుపత్రి సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లో బాల్ రెడ్డి, తాండూరు పట్టణ యూత్ అధ్యక్షులు బంటువేణు, బాతుల నాగు, భాస్కర్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మర్పల్లి ఆగస్ట్ 15 (జనంసాక్షి):** మర్పల్లి మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని స్కూళ్లలో, వసతి గృహాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద ఏర్పాటు చేశారు. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో జయరాం, పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ రవూఫ్, సహకార సంఘం ముందు చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ముందు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఐకేపి కార్యాలయం ముందు ఏపిఎం సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షుడు సురేష్, బిజెపి కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ముందు ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ



**అల్వాల్, ఆగస్ట్ 15 (జనంసాక్షి):** స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా అల్వాల్ లారీ అసోసియేషన్, శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ప్రధాన అతిథిగా హాజరైన రిటైర్డ్ జడ్జి వర్ధ బలరాం గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ప్రకాశ్ బాబు, రాజ్‌కుమార్ గౌడ్, నరేందర్, రాజేష్ గౌడ్ (కన్నా), గోపాల్, సి.ఎన్. యూ తో పాటు సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## స్పీకర్ కలెక్టర్ సమక్షంలో రామక్రిష్ణకు ఉత్తమ సీసీ ప్రశంసపత్రం



**వికారాబాద్ ఆగస్టు 15, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ వారికి సీసీగా విధులు నిర్వహిస్తున్న, ధారూర్ మండలం స్టేషన్ ధారూర్‌కు చెందిన వర్త్య రామకృష్ణ, తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్ అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఉత్తమ సీసీగా ప్రశంస పత్రం అందుకున్నారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో తమ సేవలను అందిస్తానని తమ సేవలను గుర్తించి ఉత్తమ సీసీ ప్రశంస పత్రం అందించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ నుండి 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో చేరిక



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 15 (జనంసాక్షి):** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొని కొత్తగా చేరిన కార్యకర్తలకు కండువా కప్పి ఆహ్వానించారు.

## దేశానికి స్వాతంత్రంతో స్వేచ్ఛ

- టిఆర్ఎస్ పార్టీ మండల
- అధ్యక్షుడు దా రెడ్డి వెంకట్ రెడ్డి



**మొయినాబాద్ ఆగస్టు 15 (జనంసాక్షి):** దేశానికి స్వాతంత్రం రావడంతో ప్రజలకు స్వేచ్ఛ లభించింది అని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి అన్నారు శుక్రవారం జండా పండుగను నిర్వహించుకుని గ్రామా లలో వాడవాడల జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు జాతీయ జెండాను అధికారులు నాయకులు విద్యాసంస్థల్లో అధ్యాపకులు యువజన సంఘాల్లో నాయకులు జెండాను ఎగరేసి సీట్లు పంచుకున్నారు కేతిరెడ్డిపల్లిలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కార్ రెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి అందరికి సీట్లు పంచిపెట్టారు. మీ సందర్భంగా మా రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాతృభూమి కోసం తన ధన మన ప్రాణాలను త్యాగం చేసిన భారతమాత ముద్దుబిడ్డలకు అందరం వందనం అభివందనం తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు స్వతంత్ర దినోత్సవం 15 జరుపుకోవడం మనందరికీ ఎంతో ఆనందంగా ఉందని అన్నారు దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం మనందరికీ ఎంతో స్వేచ్ఛనిస్తుందని అన్నారు భారతమాత ధాన్య సుంకలాల కు విమోచనం శుభదినం అమరవీరుల త్యాగఫలమని మనం అనుభవిస్తు న్నామని అన్నారు వారి ఆత్మకు శాంతి వర్ధిల్లాలి నివాళులు అర్పించాలన్నారు కార్యక్రమంలో తమ నాయకులు భజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చేవెళ్ల, (జనంసాక్షి):** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు 100 మీటర్ల భారీ జాతీయ జెండాతో స్వాతంత్ర్య దినోత్సవ నినాదాలు చేస్తూ పట్టణ ముఖ్య వీధులలో ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు.

**అబ్దుల్లాపూర్మెట్, (జనంసాక్షి):** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక పలు కాలనీలలో నివాసుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడూ తన వంతు పాత్ర పోషించాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు, సంఘ ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**తాండూరు (జనంసాక్షి):** భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 ఏళ్లు దాటిన సామాజిక సమానత్వం ఇంకా పూర్తిగా రాలేదని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సర్దార్ పటేల్ చౌక్‌లో బీసీ సంఘం మరియు సర్దార్ పటేల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పథకావిష్కరణలో పాల్గొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావులను స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేస్తూ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్రం కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు సామాజిక సమానత్వం ఆర్థిక న్యాయం. భారతదేశంలో బీసీలు దేశ ఆర్థిక సామాజిక నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వ్యవసాయము , వాణిజం ఇవన్నీ బీసీల శక్తితోనే బలపడుతున్నాయి. కానీ ఇంకా బీసీ సమాజం విద్యా ఉపాధి రాజకీయ రంగాల్లో వెనుక బడింది. రాజకీయ స్వతంత్రం వచ్చిన సామాజిక సమాన త్వం ఇంకా సాధించవలసిందని అన్నారు. బీసీలు బలపడితేనే దేశం బలపడుతుందని ఈ స్వత ంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగి రాబోవు తరాల కోసం బలమైన పునాది వేయాలని రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా జిల్లా నియోజకవర్గం నాయకులు నరసమ్మ, మంజుల, జగదీశ్వరి, సర్దార్ పటేల్ అసోసియేషన్ సభ్యులు, జోసఫ్, నాగేందర్, బీసీ సంఘం యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**కాప్రా, (జనంసాక్షి) :** నాగారం మున్సిపాలిటీ పరిధిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగరవేశారు. అనంతరం నాగారం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 2024- 25 క్యాలెండర్ ఇయర్ పదవ తరగతిలో ఫస్ట్ సెకండ్ థర్డ్ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతి ఇచ్చిన ముప్పు శ్రీనివాసరెడ్డి 1ర్యాంక్ జి సుహాసిని కి రూపాయలు 5000, 2 ర్యాంక ఏ లిఖిత్ కి రూపాయలు 3000, 3ర్యాంక్ ఎస్ లక్ష్మీ కీర్తనకి రూపాయలు 2000 బహుమానం ఇవ్వడం జరిగింది.. విద్యార్థులకు నగదు బహుమానం ముప్పు శ్రీనివాసరెడ్డి అంత చేశారు. ఈ సందర్భ ంగా పాఠశాల హెడ్మాస్టర్ రాములు, శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జరిగింది ..ఈ కార్య క్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాములు , నాగారం శ్రీ భవాని నాగాలింగేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాపరెడ్డి , స్కూల్ టీచర్స్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**చేవెళ్ల, ఆగస్టు 15 (జనంసాక్షి):** చేవెళ్ల మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలోని సత్యసాయి పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారీగా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... దేశంలో ప్రాణాలు ఇచ్చిన మహనీయుల ఆశాయాలను మర్చిపోరాదని సూచించారు.

**ప్రతినిధి ఘట్కేసర్, (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో ఘనంగా 79 వ స్వాత ంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి హాజరై జండా ఆవిష్కరణ చేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర అమరవీరులకు నివాళులర్పించి, 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అర్బన్‌లోకల్ బాడీస్ ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల లింగమల్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ తదితర భారత స్వాతంత్ర అమరవీరులను స్మరి ంచుకుని ప్రతి పౌరుడు జెండా వందనం సమర్పించి దేశభక్తిని చాటాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సలహాదారు మొక్క ఉపేందర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి తోడ్పడేలా కృషి చేయాలని సంఘాల నాయకు లకు తెలియజేసారు. మహిళా సంఘాల నాయకులకు శాలువాతో సత్కారం చేశారు.



**జవహర్‌నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రత్యేక అధికారి అలివేలు మంగతాయారు ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.



**తాండూరు అగస్టు 15(జనంసాక్షి):** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తాండూరులో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వాడ వాడలా మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు పార్టీలు, సంఘాల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





బొంరాస్ పేట, (జనంసాక్షి):79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం బొంరాస్ పేట,దుద్యాల మండలాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామపంచాయతీలు,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకను రెపరెపలాడింది.

**కొడంగల్ ,ఆగస్టు 15 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ బి.విజయ్‌కుమార్ జెండా ఆవిష్కరించారు.కొడంగల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ జెండా ఆవిష్కరించారు. కొడంగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ బలరాం నాయక్ జెండా ఆవిష్కరించారు.

**అల్వాల్, ఆగస్ట్ 15(జనంసాక్షి):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

**జవహర్‌నగర్, (జనంసాక్షి):** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని



ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో శుక్రవారం ఘనంగా జరిగాయి. సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ట్రాఫిక్ సిబ్బంది హాజరయ్యారు.

## పుడమి పాఠశాలలో
## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 15 (జనంసాక్షి):** ఇబ్రహీం పట్నం మండల పరిధి లోని రాయపోల్ లోని పుడమి పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజు,స్కూల్ ఇ న్చార్జి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



**కాప్రా (జనంసాక్షి):** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగారం మున్సిపల్ పరిది లో శిల్పా నగర్ పార్కులో వాకర్స్ టీమ్ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత రెడ్డి జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పోరాటంతోనే మనకు స్వాతంత్రం లభించిందని అన్నారు. అనంతరం కాలనీవాసులు కౌన్సిలర్‌కి ఆయన చిత్రంతో ఫోటోను బహుమతిగా అందజేశారు. రిటైర్డ్ ఆర్మీ సభ్యులను సన్మానించారు.



**బొంరాస్ పేట,ఆగస్టు 15 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ,తుంకిమెట్ల పంచాయతీ కార్యదర్శి రాజేష్ ప్రజలకు అందించిన సేవలకు గాను ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అధికారులుగా ఎంపిక చేసింది. దీంతో శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకోవడం పట్ల మండల పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అధికారుల సేవకు పట్టం



**మర్పల్లి ఆగస్టు 15 (జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్పల్లి మండలంలో పనిచేస్తున్న వారికి జిల్లా స్థాయి ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఏపీఓ అంజిరెడ్డి, గిర్ధవర్ వెంకటేష్, గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్, అటెండర్ యశోద లకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతిజ్ జెన్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి చేతుల మీదగా అవార్డును అందుకున్నారు.

## తాండూర్ గురుకుల ఇంటర్ టాపర్ విద్యార్థికి అభినందనలు

- స్పీకర్ అభినందించి10 వేల చెక్కు.
- అభినందన పత్రం అందజేత.



**తాండూరు అగస్టు 15(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా తాండూరు తెలంగాణ గురుకుల బాలికల జూనియర్ కాలేజీ లో ఇంటర్ బైపీసీ సెకండియర్ లో 1000 మార్కులకు 992 మార్కులు సాధించిన విద్యార్థిని మమత డిస్టిక్ టాపర్గా రావడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుక

## జిల్లా స్థాయి ఉత్తమ అధికారుల ప్రశంసా పత్రం అందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి ఆగస్టు 15(జనంసాక్షి):** మోమిన్ పేట మండల కేంద్రంలో పనిచేస్తున్న జిల్లా స్థాయి ఉత్తమ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో విజయ లక్ష్మి మండల పరిషత్ సూపరింటెంట్ రాజ మల్లయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శంకర్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి లకు శుక్రవారం 79 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ మండల ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా లభించిన పత్రంతో ప్రజలకు మెరుగైన సేవలం దించే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు దక్కే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు సంపాదించుకునేలా ప్రయత్నం చేస్తానని ఆమె అన్నారు. జిల్లా స్థాయికి ఎంపిక చేసిన అధికార యంత్రంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.డీఈఓ రేణుక దేవి కూడ విద్యార్థిని ప్రిన్సిపల్ ను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ ప్రవీణరెడ్డి ,పేరెంట్స్ పలువురు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు



**దోమ ఆగస్ట్ 15(జనంసాక్షి):** గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దోమ మండల పరిధిలోని గొడుగోనిపల్లి గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మి ఇల్లు పాక్షికంగా దెబ్బతిని వెనుక సగభాగం ఇల్లు కూలడంతో నిత్యావసర సరుకులు, వస్తువులు తడిసి ముద్దాయ్యాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామంలోని పలువురు కోరుతున్నారు. గత 30 సంవత్సరాలుగా ఇదే ఇంట్లో ఉంటున్నామని, నిన్న కురిసిన భారీ వర్షానికి ఇళ్లు కూలిపోయినట్లుగా బాధితురాలు కన్నీరుమున్నీరైయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి తనను ఆదుకోవాలని అలాగే అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నట్లుగా బాధితురాలు వాపోయింది.....

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

- చేవెళ్ల అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ రత్నం



**షాబాద్, ఆగస్టు 15(జనంసాక్షి) :** స్వతంత్రం నా జన్మ హక్కు అని భారతీయ పౌరుడిగా మువ్వన్నెల జెండాను చేత పట్టి షాబాద్ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మండల బిజెపి అధ్యక్షులు మాన య్యతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదుల గుండెల్లో భయం పుట్టిందన్నారు. రాబోయే రోజుల్లో ఉగ్రవాదం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయక`త్వంలో తుడిచిపెట్టుకుపోతుందని అన్నారు. భారతదేశం ప్రపంచ దేశాల కన్నా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధి కార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు జక్కని శేఖర్, స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాము, మండల జనరల్ సెక్రెటరీ దాదే మహేష్, మండల ఎలక్షన్ ఇంచార్జ్ వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి 10వ తరగతి మిత్రుల అండ



**బొంరాస్ పేట, ఆగస్టు 15( జనంసాక్షి) :** మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామా నికి చెందిన కోడిగంటి లక్ష్మి,వెంకటయ్య దంపతులు ఈనెల 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వెంకటయ్య చిన్ననాటి 10వ తరగతి స్నేహితులు అందరూ కలిసి అనాథలుగా మారిన పిల్లలను ఆదుకోవాలని నిశ్చయించుకుని శుక్రవారం రూ.51,200 ఆర్థిక సహా యం పిల్లలకు అందజేశారు.




## ద్వారక హైస్కూల్ దోమలగూడలో వేడుకలు



**జనంసాక్షి హైదరాబాద్ :** హిమైత్ నగర్ దోమలగూడ ద్వారకా హై స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారక స్కూల్ డైరెక్టర్ సరిత రాయి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అతిథులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి విలువలను ఆచరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితం చేశారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, మహానీయులకు ఘన నివాళులర్పించారు

## చిన్నారుల మధ్య స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ పరిధిలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్న సంచార జాతుల మధ్యలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపి చిన్నారులకు బహుమతులు, వివిధ రకాల తినుబండారాలను అందించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. రోడ్ల పక్కన ఫుట్ పాత్‌ల మీద జీవనం సాగిస్తున్న సంచార జాతుల మధ్యలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపి చిన్నారులకు బహుమతులు, వివిధ రకాల తినుబండారాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు దయాకర్, మాధవి, స్కై ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఓ.పావని సేవ సభ్యులు గౌతమ్, సుధ తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఎగురవేసిన డాక్టర్ గెల్ల అశోక్



**జనంసాక్షి (రవితేజ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా చింతలంక గ్రామం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ గెల్ల అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అతిథులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి విలువలను ఆచరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితం చేశారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం చింతలంక గ్రామం కార్యకర్తలు గ్రామ ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, మహానీయులకు ఘన నివాళులర్పించారు



**ఘట్కేసర్ మున్సిపల్లోని పలు వార్డుల్లో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**ఘట్కేసర్ (జనంసాక్షి) :**

## సిద్ధిస్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం





**జనంసాక్షి (రవితేజ) :** అల్విన్ కాలనీలోని సిద్ధిస్ స్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయోత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిస్ స్కూల్ డైరెక్టర్ శ్రీ సత్య శర్మ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో చక్రదారి నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు గారు, ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు గారు, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ గారు, ట్రెజరర్ డి. శ్రీనివాస్ రావు గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అతిథులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి విలువలను ఆచరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితం చేశారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, మహానీయులకు ఘన నివాళులర్పించారు

## 'రెసోనెన్స్'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రెసోనెన్స్ పటాన్చెరు క్యాంపస్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని 'రైజింగ్ విత్ ప్రైడ్ – లీడింగ్ విత్ పర్పస్' అనే అంశంతో జరిపారు. ఈ వేడుకలో 'భారత్ దర్శన్ – చక్ర నిర్మాణం' ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో రంగు రంగుల వర్ణ చిత్రాలతో భారత దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, ఐక్యతను అద్భుతంగా ఆవిష్కరించారు. దేశం సహనశక్తి, ప్రగతి, భవిష్యత్తు పట్ల ఉన్న దృక్పథాన్ని ఇది ప్రతిబింబించింది. 'పరేడ్ ఆఫ్ ఆనర్ – మార్చ్ పాస్ట్ అండ్ సెల్యూట్' కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు జాతీయ పతాకానికి వేదికపై ఉన్న అతిథులకు వందనం చేశారు. ఈ వేడుక దేశం పట్ల, సాయుధ దళాల పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి దోహదపడే బాధ్యతాయుత పౌరులను రూపొందించడంలో విద్య పాత్ర ఎనలేనిదన్నారు. విలువలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మన దేశ స్వేచ్ఛను స్మరించుకునే సందర్భం మాత్రమే కాదని, విద్యార్థుల మనస్సులలో దేశభక్తిని రేకెత్తించే సందర్భం కూడా అన్నారు. అదేవిధంగా అనేకమంది ధైర్యవంతుల త్యాగాలను గుర్తు చేసుకునే సందర్భమన్నారు. ఇది దేశ ఐక్యత, సమగ్రత, విలువలకు ప్రేరణ ఇస్తుందన్నారు. ఇటువంటి వేడుకలు మన గతాన్ని గౌరవించడమే కాకుండా, విద్యార్థులను బాధ్యతాయుత భవిష్యత్తు పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ వేడుకలకు 1500 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



## పోచారం మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో..



**ఘట్కేసర్ (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో, ఎల్ఐసి కాలనీలో, నారపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం, నారపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు, యువ నాయకులు బద్దం మల్లికార్జున్ రెడ్డి, ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కె.వినోద్ కుమార్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికల కృష్ణారెడ్డి, ఎండి నవాబ్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గణేష్ యాదవ్. పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు, సహదేవ గౌడ్. నరేష్ గౌడ్. నరసింహ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

టీటీయూసీ, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో

## మోతె శోభన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఉప్పల్ (జనంసాక్షి) :** తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ (టీటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద టిటియుసి రాష్ట్ర నాయకులు,






కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేశారు. శోభన్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న శోభన్ రెడ్డి వర్చువల్ వీడియో కాల్ ద్వారా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకులు శోభన్ రెడ్డికి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వారి నాయకత్వంలో భాగమై సేవలు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా ఆరోగ్య సేవలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. శోభన్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, మరింత ఉన్నత స్థానాల్లోనూ ప్రజాసేవలో కొనసాగాలని కోరుకున్నారు. తనకు అందిన ప్రేమ, ఆశీస్సులకు ప్రజలందరికీ శోభన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.